# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 516 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, శనివారం.15 .11.2025 పేజీలు : 6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875





Dr. ప్రకాష్ జాదవ్, Nivas News Channel Chairman




Dr. ప్రకాష్ జాదవ్, Nivas News Channel Chairman




## జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నివాళి అర్పించిన రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 14**

భారతదేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. నెహ్రూ జయంతిని పురస్కరించుకుని చిన్నారులందరికీ ముఖ్యమంత్రి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార పార్టీకే పట్టం!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 14**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించారు తన సమీప అభ్యర్థి (బీఆర్ఎస్) పార్టీకి చెందిన మాగంటి సునీత పై విజయం సాధించారు. ఈరోజు ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమై అయినప్పటి నుంచి నవీన్ యాదవ్ కు రౌండ్ రౌండ్ కు ఆదిక్యంపెరుగుతూనే ఉంది, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ సత్తా చాటింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించారు. మొత్తం అన్ని రౌండ్లలోనూ కాంగ్రెస్ ఆధిక్యత కొనసాగింది. ఈ పోరులో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత పై కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్,25 వేల ఓట్లకు పైగా మెజార్టీతో గెలుపొందారు. మరోవైపు ఏ ఒక్క రౌండ్ లోను మాగంటి సునీత, అధిక్యం దక్కించుకోలేక పోయారు. ఈ గెలుపు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కు కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. దీంతో గాంధీ భవన్ వద్ద కాంగ్రెస్ నేతలతో పాటు కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోగా.. బీజేపీ డిపాజిట్ గల్లంతయ్యింది.

## బిహార్ సీఎంగా సామ్రాట్ చౌధరి?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 14**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్ డి ఏ.భారీ విజయం సాధించింది. దీంతో సీఎం అభ్యర్థిపై ఎన్ డి ఏ నేతల్లో తర్జనభర్జన జరుగుతోంది. తారాపుర్ నుంచి బిజెపి అభ్యర్థిగా విజయం సాధించిన ప్రస్తుత డి సి ఎంసామ్రాట్ చౌధరీకి.. సీఎంగా ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఆయన నీతీశ్ కుమార్ నివాసానికి చేరుకున్నారు. ఎక్కువ సీట్లు సాధించిన BJP సీఎం కుర్చీని దక్కించుకోవాలని భావిస్తోంది. సీఎం కుర్చీని నీతీశ్ వీడుతారా లేదా చూడాలి.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ల్లో కాంగ్రెస్ విజయం పై మంత్రి సీతక్క పత్రిక ప్రకటన

**హైదరాబాద్ నివాస్ న్యూస్**



నవంబర్ 14 జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కు అపూర్వ విజయాన్ని కట్టబెట్టిన ఓటర్లకు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఈ విజయం కోసం కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ధన్యవాదాలు. ఘన విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అభినందనలు.

ఇది చారిత్రాత్మక విజయం. చరిత్ర గుర్తుపెట్టుకునే గెలుపు ఇది. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని, అనంతమైన అబద్దాలకు ప్రజలు చెప్పిన గుణపాఠం ఇది.

రెండేళ్ల ప్రజా పాలనకు, రేవంత్ రెడ్డి పరిపాలనను లభించిన ఆమోదం. ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు కట్టిన పట్టం ఈ విజయం. కాంగ్రెస్ పాలనకు తిరుగు లేదని నిరూపించారు.

చింత చచ్చినా పులుపు చావదు అన్నట్లుగా టిఆర్ఎస్ పదేళ్ల పాపలు ఇంకా పచ్చిగానే ఉన్నాయి. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి రెండేళ్లు అయినా ప్రజలు టిఆర్ఎస్ మోసాలను మరిచిపోలేదు. అందుకే ప్రజలు వెంటపడి ఓడించారు.

దోపిడి సొమ్ముతో సోషల్ మీడియాలో విచ్చలవిడిగా తప్పుడు ప్రచారం చేశారు.

సోషల్ మీడియాలో తప్ప తెలంగాణ సొసైట్ లో బి ఆర్ ఎస్ లేదని జూబ్లీహిల్స్ ఎన్నికలతో తేలిపోయింది

మీ బురద రాజకీయాలకు ప్రజలు సమాధి కట్టారు. ఇప్పటి కైనా బుద్ధి తెచ్చుకుని హుందాగా రాజకీయాలు చేయండి.

రాజకీయాలు అంటే రాద్ధాంతం కాదు. రాజకీయం అంటే సిద్ధాంతం. గెలుపోటములు సహజం. ఆ విషయాన్ని గ్రహించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి. లేకపోతే..మీ పార్టీ కనుమరుగు కావడం ఖాయం.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక హస్తగతం!




**హైదరాబాద్, నివాస్ న్యూస్ నవంబర్ 14**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో 8 రౌండ్ కౌంటింగ్ పూర్తి 8వ రౌండ్ ముగిసే సరికి మొత్తానికి 23 వేల పైచిలుకు మెజారిటీలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్



# జూబ్లీహిల్స్ విజయం

## అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్ రాజకీయ విశ్లేషకుడు చుంచు కుమార్ విశ్లేషణ



హైదరాబాద్ నివాస్ న్యూస్ ప్రతినిధి నవంబర్ 14

"గెలుపు రేసు గుర్రాలపై రాదు– ప్రభుత్వాల పనితనంపై వస్తుంది."
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఎ ఓటింగ్ యుద్ధం కాదు,
విద్యార్థుల భవిష్యత్తు – తల్లిదండ్రుల విశ్వాసం – విద్యా సంస్కరణలు
అనే మూడు కత్తులతో సాగిన చరిత్రాత్మక పోరాటం.
ఈ యుద్ధంలో అత్యంత ప్రభావవంతమైన ఆయుధయ
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ధైర్యమైన, స్పష్టమైన వ్యాఖ్యలు.
ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల యూనియన్‌ల బంద్ బెదిరింపులపై ఆయన చేసిన సంచలన మాటలు:
"విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడితే తాట తీస్తాం!"
ఈ ఒక్క తీరు రాష్ట్ర వ్యాప్తంగా యువత హృదయాల్లో
కొత్త నమ్మకం – కొత్త శక్తి – కొత్త దిశ సృష్టించింది.
విద్యార్థులకు రేవంత్ రెడ్డి 'అభయ హస్తం'
ఈ ధైర్యవాక్యాలతో
విద్యార్థులు తిరిగి ఆశలు చిగురించుకుని,
తల్లిదండ్రులు నమ్మకం పెంచుకుని,
అధ్యాపకులు ప్రభుత్వం వైపు నిలబడి,
యువత మొత్తం ఒకే స్వరంతో "ఇదే కావాల్సిన నాయకత్వం!" అన్నారు.
ప్రైవేట్ యూనివర్సిటీల బెదిరింపులపై ఇటువంటి కఠిన వైఖరి
తెలంగాణ రాజకీయాల్లో అరుదైన నిబద్ధతకు నిదర్శనం.
ఇది ప్రజల హృదయాలను నేరుగా కాంగ్రెస్ వైపు మళ్లించింది.
జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు 'అనూహ్య గెలుపు' ఎలా సాధ్యమైంది?
చుంచు కుమార్ విశ్లేషణ ప్రకారయ
ఈ గెలుపు ప్రచారాల వల్ల కాదు
నాయకత్వం చేసిన పనితనం ఫలితం.
కాంగ్రెస్ గెలుపుకు కారణమైన మూడు కీలక అంశాలు:
1 విద్య కోసం భయపడని ధైర్యత
2 విద్యార్థుల కోసం నిలబడ్డ నిజమైన నిబద్ధత
3 విద్యా సంస్కరణల కోసం అచంచల సంకల్పం
ఈ మూడు కలిసి నవీన్ యాదవ్ విజయాన్ని
చరిత్ర పుటల్లో ముద్రించాయి.
ప్రజల అభిప్రాయం ఎ "విద్య కోసం పోరాడితే ప్రజలే గెలిపిస్తారు!"
అధికారాలు పోతాయనే భయం లేకుండా,
విద్యార్థుల కోసం నిస్సంకోచంగా నిలబడే నాయకత్వయ
అదే ప్రజలకు కావాల్సిన ఆదర్శం.
విద్యార్థుల జీవితాలను రోడ్డుపైకి నెట్టే బందులను అడ్డుకోవడం,
ప్రజల కోసం తీసుకున్న స్పష్టమైన నిర్ణయాలు
వీటితో కాంగ్రెస్‌పై ప్రజల్లో నమ్మకం పెరిగింది.
తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ ఎగబాకడానికి కారణాలు
నైపుణ్యాధారిత విద్యపై గట్టి దృష్టి
ప్రైవేట్ కళాశాలల దందాలపై కత్తిలాంటి చర్యలు
విద్యార్థుల సంక్షేమంపై స్పష్టమైన ప్రణాళికలు
ప్రజల కోసం నిలబడే ధైర్య నాయకత్వం
ఈ నాలుగు కలిసి కాంగ్రెస్‌కు
స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బలమైన స్థానం తీసుకొచ్చాయి.
"విద్య కోసం నిలబడిన ప్రభుత్వం ప్రజల చేతులెత్తి ఆహ్వానించబడుతుంది."
మతం కాదు జాతి కాదు డబ్బు కాదు
గెలుపు అనేది నాయకుడి పనితనాన్ని చూసే ప్రజల తీర్పు.
జూబ్లీహిల్స్ ఫలితయ
ప్రజలు ఆశించిన విధంగా పనిచేస్తే
ఎలాంటి పదవీ ఒత్తిళ్లు అడ్డుకోలేవని నిరూపించింది.
ఇది కేవలం ఒక నియోజకవర్గ గెలుపు కాదు
తెలంగాణ విద్యార్థుల గెలుపు.
ప్రజా న్యాయం గెలుపు.
విద్యకు విలువ ఇచ్చిన ప్రభుత్వానికి ప్రజల ఇచ్చిన గౌరవం.
స్థానిక సంస్థల ఎన్నికలకు స్పష్టమైన వచ్చి అవకాశం
17వ తేదీన జరిగే స్థానిక సంస్థల ఎన్నికల పై స్పష్టత వచ్చే అవకాశం కూడా
ప్రజలు పనితనాన్ని చూసి తీర్పు ఇస్తారని,
రేవంత్ రెడ్డి చెప్పిన ప్రతి మాట
ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిందని
చుంచు కుమార్ స్పష్టం చేస్తున్నారు.

# బీజేపీ రాష్ట్ర గిరిజన నేత పై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ దాడి..

## తీవ్రంగా ఖండించిన గిరిజన మోర్చ రాష్ట్ర నాయకులు మాలోతు నాను నాయక్



హనుమకొండ నవంబర్ 14 న్యూస్ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్ పై ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ దాడి చేయడాన్ని గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు మాలోతు నాను నాయక్ తీవ్రంగా ఖండించారు. ఓ ప్రత్యక్ష ప్రసారంలో బీజేపీ యువ గిరిజన నేత, చదువుకున్న నాయకుడు డాక్టర్ సోలంకి శ్రీనివాసపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ రావు దాడి చెయ్యడం అత్యంత దురదృష్టకరమని ఇది ఒక వ్యక్తిపై దాడి మాత్రమే కాదు గిరిజన సమాజగౌరవంపై, గిరిజనుల ఆత్మగౌరవంపై చేసిన నేర ప్రయత్నం అన్నారు ఒక ప్రజా ప్రతినిధి ఉంటూ..పదవిని దుర్వినియోగం చేసుకుంటూ కుల అహంకారం చూపిస్తూ గిరిజన నాయకుడిపై దౌర్జన్యానికి దిగడం తెలంగాణ ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం అన్నారు. బల్మూరి వెంకట్ ను వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సహా, సంబంధిత అన్ని కఠినమైన చట్టాల కింద కేసు నమోదు

## తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అప్గ్రేడెడ్ జూనియర్ కాలేజ్ మరియు పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా సెక్రటరీ వేశాధారణలో బి. కావ్య శ్రీ





మణుగూరు నవంబర్ 15 నివాస్ న్యూస్ ప్రతినిధి :-

తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అప్గ్రేడడ్ జూనియర్ కాలేజ్ మరియు పాఠశాల(గర్ల్ స్ )-మణుగూరు నిన్న అనగా 14-11-2025 న బాలల దినోత్సవం ఆనందంగా జరిగిన సందర్భంగా 10వ తరగతి చదువుతున్నా విధార్థినులు వారి ఉపాధ్యాయుల వేశాధారణలో చిన్న తరగతుల వారికీ ఎంతో చక్కగా అర్థం అయ్యేవిధంగా పాఠాలను బోధించారు.మరియు ఎంతో చక్కగా ప్రతి ఒక్క విద్యార్థినిలు ఈ సందర్భంగా అన్నిటిలో పాల్గొనడం జరిగింది...

# బీసీ దీక్షలతో కేంద్రం దిగి రావాలిరాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి బీసీ సంఘాల జేఏసీ

హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 14

బీసీలను నమ్మించి మోసం చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటే ఇందిరాపార్క్ ధర్నాచౌక్లో ధర్మ పోరాట దీక్ష హాజరైన దత్తాత్రేయ, కోదండరాం, అద్దంకి, మధుసూదనాచారి, ఎల్ రమణ, మధు యాష్కీ, జాజుల ముషీరాబాద్ తెలంగాణ ఉద్యమం తరహాలో.. బీసీ ఉద్యమం చేస్తే కేంద్రం దిగిరాక తప్పదని బీసీ సంఘాల జేఏసీ స్పష్టం చేసింది. పార్టీలకు అతీతంగా బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ ఉద్యమం ఉధృతం చేయాలని పిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్షంతో వెళ్లాలని కోరింది. పార్లమెంటు వేదికగా కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై పోరాడడానికి రాజకీయ కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేసింది.బి పోరాడకుండా బీసీలను నమ్మించి మోసం చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించింది. బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్లో రిజర్వేషన్లు ఎవరు ఇచ్చే బిక్ష కాదు.. ఇది మా హక్కు.. బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు పెంచాలని పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని ప్రధాన డిమాండ్ తో బీసీల ధర్మ పోరాట దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు బండారు దత్తాత్రేయ, కోదండరాం, అద్దంకి దయాకర్, మధుసూదనాచారి, ఎల్ రమణ మధు యాష్కీ, గుజ్జ కృష్ణ, కుందారం గణేష్ చారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరై మద్దతు పలికారు.బి

రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు వాటా ఇయ్యాలి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం న్యాయమైనదేనని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. బీసీల వాటా బీసీలకు దక్కితేనే దేశంలో అందరికీ న్యాయం జరుగుతుందని, ఈ విషయంలో ప్రధాని మోదీతో మాట్లాడుతానని తెలిపారు. బీసీ రిజర్వేషన్లతో పాటు రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు వాటా ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. బీసీల డిమాండ్ న్యాయమైనది ప్రజాస్వామ్యమైనదని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.

పరిష్కరించే బాధ్యత పెద్దన్నగా కేంద్ర ప్రభుత్వం తీసుకోవా లని

రాష్ట్ర ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతుందని తెలిపారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడానికి సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పిస్తామని అద్దంకి దయాకర్ తెలిపారు.




కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించకుండా అడ్డు తగులుతుందని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి పార్లమెంట్ వేదికగా బీసీల తరఫున పోరాడడానికి రాహుల్ గాంధీని కోరతామని మధుయాష్కీ గౌడ్ అన్నారు.బి

అలాగే, బీసీ రిజర్వేషన్ల అమలు కోసం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచడానికి కార్యాచరణ రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డిని, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ను కలిసి కోరతామని తెలిపారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత కల్పించకుండా స్థానిక సంస్థలకు వెళితే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈ దఫా బీసీ రిజర్వేషన్లు సాధించడం కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీసీలు పోరాడతారని.. 42% రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ రిజర్వేషన్లపై.. వెనక్కి తగ్గకుండా పోరాటం నడుపుతామన్నారు. కో ఆర్డినేటర్ గుజ్జ కృష్ణ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో బీసీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో కుల్కచర్ల శ్రీనివాస్, కనకాల శ్యాంకర్మ, వీరస్వామి, ప్రొఫెసర్ బాగయ్య, మనీ మంజరి సాగర్, శ్రీనివాస్ గౌడ్, వేముల రామకృష్ణ, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.


## బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ పూర్వ వరంగల్ జిల్లా ప్రతినిధులు కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి మరియు రిజిస్టర్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు



హనుమకొండ జిల్లా నవంబర్ 14 న్యూస్

ఈ వినతి పత్రంలో విద్యావిభాగంలోని అధ్యాపకుడు డాక్టర్ పోరిక రమేష్ కు మానసిక వేదన చేశారని వారు నేషనల్ ట్రైబల్ ట్రిబ్యునల్ కి విన్నవించుకున్నారు. సదరు ట్రిబ్యునల్ కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ గారికి తాఖీదులు జారీ చేసినారు జారీ చేసిన తాకీదులో 15 రోజులలో కమిటీ వేసి కమిటీ నిర్ణయాలు పంపాలని తాకీదులో ఉన్నది. కానీ ఇంతవరకు విశ్వవిద్యాలయం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు కమిటీ వేసి నిజనిర్ధారణ చేయాలని బాధితుడు పోరిక రమేష్ ను న్యాయం చేయాలని బంజారాహిల్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విఎన్ నాయక్ , పోరిక శామ్యూల్నాయక్ , నునావత్ జవహర్లాల్ నాయక్ , పోరిక జవహర్ లాల్ నాయక్, వాంకుడోత్ వీరన్న , వాంకోడత్ అమ్మ నాయక్, భానోత్ అర్పిత, అనసూయ భూక్యా శ్రవణ్ కుమార్, భూక్యా సిద్దు నాయక్, ఈర్య నాయక్, పాల్గొన్నారు.

# నెహ్రూ సేవలను తుడిచిపెట్టేందుకు చూస్తున్నారు !



న్యూఢిల్లీ : ఆధునిక భారతాన్ని నిర్మించేందుకు జవహర్‌లాల్ నెహ్రూ అందించిన అపారమైన, విశేష సేవలను ఈనాడు ప్రధాని నరేంద్ర మోడీ నిరాకరిస్తున్నారని, అవమానిస్తున్నారని, వక్రీకరిస్తున్నారని, రాక్షసంగా చూపించేందుకు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ విమర్శించింది. తన వారసత్వంపై జరుగుతున్న ఈ దాడి నుండి భారత దేశ తొలి ప్రధాని బయటపడాలని, బయటపడతారని పేర్కొంది.

దేశ 20వ శతాబ్దపు చరిత్ర నుండి నెహ్రూను తుడిచిపెట్టాలని ఎవరైతే కోరుకుంటున్నారో వారిలోని అభద్రతలు, భయాలు ఈ రకంగా ప్రతిబింబిస్తున్నాయని కాంగ్రెస్ విమర్శించింది. నెహ్రూ 136వ జయంత్రి సందర్భంగా కాంగ్రెస్ ప్రధాని మోడీ ప్రభుత్వంపై ఈ వ్యాఖ్యలు చేసింది. ఇక్కడ శాంతివనంలోని నెహ్రూ మెమోరియల్ వద్ద కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ మాజీ చీఫ్ సోనియా గాంధీలు పుష్పాంజలి ఘటించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. 8 మంది మృతి




హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 14

మహారాష్ట్రలోని పుణేకు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైవేపై ఆరు వాహనాలను ట్రక్కు ఢీకొట్టింది. ఆరు వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది స్పాట్లోనే మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను రెస్క్యూ బృందాలు ఆస్పత్రులకు తరలించాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్ మెంట్ యూనిట్ ప్రారంభం



సీరోల్ మండలం కోర్లకుంట గ్రామపంచాయతీ చెరువు దగ్గర సమీపం ప్రభుత్వంస్థల పరిధిలో ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్ మెంట్ యూనిట్ సైట్ 20 గుంటల స్థలంలో శుభ్రంగా చేసి పని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, తహసీల్దార్ పున్నం చందర్ , ఎంపీడీఓ ఎండీ.గౌస్ జీపీ కార్యదర్శులు కె. సతీష్ , పోలీస్ సిబ్బంది. జీపీ ఎంపీడబ్ల్యు సిబ్బంది హాజరయ్యారు.

# భూస్వాముల భూములు పేదలకు లక్షలాది ఎకరాల పంచిన ఘన చరిత్ర సిపిఐ

**కమ్యూనిస్టుల పోరాటాలతోనే ప్రజల సమస్యలు పరిష్కారం విజయ సారథి సిపిఐ జిల్లా కార్యదర్శి**




**కురవి నవంబర్ 14 (నివాస్ న్యూస్) :**

కమ్యూనిస్టుల నాయకత్వంలో కొనసాగుతున్న పోరాటాలతోనే దేశంలో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి అన్నారు. సిపిఐ డోర్నకల్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నెల్లూరి నాగేశ్వర్ రావు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయ సారథి మాట్లాడుతూ భారత గడ్డపై సిపిఐ వందేళ్లుగా స్వాతంత్ర పోరాటం లో తనదైన పాత్ర పోషించి,సంస్థానాల విలీన పోరాటాలలో, భూస్వాముల భూములు పేదలకు లక్షలాది ఎకరాల పంచిన ఘన చరిత్ర సిపిఐ ది అని, రాజభరణ రద్దు, బ్యాంకుల జాతీయకరణ, భూ సీలింగ్ యాక్ట్, కార్మికుల హక్కుల కోసం, యువకులకు ఉపాధి అవకాశాల కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నది సిపిఐ మాత్రమే నని అన్నారు .సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 21న కురవి కి వచ్చే బస్సు జాత ను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశం లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, డోర్నకల్ మండల కన్విర్ తురక రమేష్, దంతాలపల్లి మండల కన్వీనర్ పోలేపాక వెంకన్న, కురవి మండలసహాయ కార్యదర్శి బ్రహ్మహాసమ్మయ్యకురవి టౌన్ కార్యదర్శి తురక రమేష్, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, దొంతురామ్మూర్తి బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు, రామగోని రవి, బస్వ కొమరయ్య, బొల్లు వెంకన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఒడ్డుగూడెం లోని శ్రీ చైతన్య పాఠశాల నందు ఘనంగా జరిగిన బాలల దినోత్సవ వేడుకలు



**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

పాల్వంచ పట్టణంలోని ఒడ్డుగూడెం శ్రీచైతన్య పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మిర్యాలరాణి మాట్లాడుతూ నెహ్రూ గారికి పిల్లలంటే అమితమైన ప్రేమ అని,ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.కొత్తగూడెం జోన్ ఏ.జి.యం జయప్రకాష్,నెహ్రూ గారి దార్శనికతతో దేశం పురోగతి సాధించిందని తెలిపారు.విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.పిల్లల వేషధారణ,ర్యాంప్ వాక్ అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అధ్యాపక బృందం కృషి చేసింది.

# ఎంజీఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి గారిని కలిసిన దళిత రత్న కేదాసి మోహన్ మాదిగ




**వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి నవంబర్ 14**

ఈరోజు వరంగల్ మహాత్మా గాంధీ మెమోరియల్ ఆస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దళిత రత్న కేదాసి మోహన్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణలోనే అతి పెద్దదైన ఎంజీఎం హాస్పిటల్లో రోగులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ లో అత్యాధునిక పరికరాలను సమకూర్చి పేద రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని సూపరిండెంట్ కోరినారు వారి వెంటా నారాయణ శంకర్ లు ఉన్నారు

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**-ఎం.పి,యు. పి.ఎస్, సూధనపల్లి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చిన్నం ప్రదీప్ కుమార్....**

**-జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులు**



కురవి నవంబర్ 14(నివాస్ న్యూస్):బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కురవి మండలం ,ఎంపీ, యు పి ఎస్, సూధనపల్లి లో ఘనంగా స్వయంపాలన దినోత్సవం జరిగింది. ఎంపీ, యు పి ఎస్, సూధనపల్లి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చిన్నం ప్రదీప్ కుమార్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. తదనంతరం పాఠశాలలోని పిల్లలందరూ ఉపాధ్యాయులుగా మారి తరగతులను బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోఉపాధ్యాయులుగా డి. మమత, డీఈఓ గా టీ.దీపిక, ఎం ఈ ఓ గా ఎ.గణేష్ , కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులుగా జె.అభిరామ్,హెచ్ ఎం .గా జి .చందు,పీడీగా బి.రిషి, అటెండర్ గా ఐ.ఉదయ్ కుమార్,ఉపాధ్యాయులుగా బి.తేజ సాత్విక్, జి.సాత్విక,యు.సంధ్య, జి.కుందనశ్రీ, యం.శశి భార్గవ్,ఈ.అలేఖ్య, ఎం.అలేఖ్య,ఎం.లిఖిత లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆంజద్ పాషా, బాలరాజు, సరోజ,శుభ, సారంగం,ప్రగతివిద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం సందర్భంగా పారిజాతం మొక్కను నాటిన ప్రకృతి ప్రేమికులు,చిన్నారులు




**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం పట్టణం రామవరం క్లబ్ ఏరియాలో హరిత కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు,మన్ కీ బాత్, సింగరేణియన్ కే.ఎన్. రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రకృతి హారిక దీక్షకురాలు నైనిక రజువా,ప్రత్యేక వేషధారణలో పాల్గొన్న చిన్నారులు ఆర్యన్, అదన్ సామ్యూన్, అనన్య, వైశాలి, శాన్వి, జాను, చిన్నిలతో కలిసి పారిజాతం మొక్కను నాటారు.1964 రోజులుగా ప్రతీ రోజు ఒక మొక్క నాటే సేవా కార్యక్రమం సందర్భంగా ఈ మొక్కను నాటినట్టు రాజశేఖర్ తెలిపారు.చిన్నారుల్లో పర్యావరణ స్పృహ పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానికులు, పాల్గొన్నారు.

# ఎన్నికలు న్యాయంగా జరగలేదు

న్యూఢిల్లీ : బీహార్ అసెంబ్లీ ఎన్నికలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ స్పందించారు. బీహార్ ఎన్నికలు మొదటి నుంచి కూడా న్యాయంగా జరగలేదనీ, అందుకే విజయం సాధించలేకపోయామని ఆరోపించారు. ఫలితాలు ఆశ్చర్యకరంగా వచ్చాయని పేర్కొన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్నామని ఆయన తెలిపారు. ఫలితాలపై కాంగ్రెస్, ఇండియా బ్లాక్ లోతైన సమీక్ష జరుపుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు తాము మరింతగా కృషి చేస్తామని వివరించారు. మహాగట్‌బంధన్ కూటమి పట్ల విశ్వాసం ఉంచిన లక్షలాది మంది బీహార్ ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ప్రజా తీర్పును గౌరవిస్తాం : ఖర్గే

బీహార్ ప్రజల నిర్ణయాన్ని తాము గౌరవిస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగపరుస్తూ ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చే శక్తుల పట్ల తాము పోరాటాన్ని కొనసాగిస్తామని చెప్పారు. ఎన్నికల ఫలితాలపై సమగ్ర అధ్యయనం జరుపుతామని వివరించారు. కాంగ్రెస్ కార్యకర్తలు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని ఎక్స్‌లో రాసుకొచ్చారు. ప్రజల్లో ఉంటూ.. రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు మన పోరాటం కొనసాగుతుందని వివరించారు. తమ పోరాటం నిబద్ధతతో కూడుకొని ఉంటుందని పేర్కొన్నారు.

# చింతపల్లి జడ్పిహెచ్ఎస్ లో ఘనంగా స్వయంపాలన దినోత్సవం

**విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...**

**జడ్పిహెచ్ఎస్ ,చింతపల్లి ప్రధానోపాధ్యాయులు బానోత్ శంకర్....**

**జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులు**






సీరోల్ నవంబర్ 14(నివాస్ న్యూస్) బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరోల్ మండలం ,జడ్పిహెచ్ఎస్, చింతపల్లి లో ఘనంగా స్వయంపాలన దినోత్సవం జరిగింది. జడ్.పి.హెచ్.ఎస్ చింతపల్లి ప్రధానోపాధ్యాయులు బానోత్ శంకర్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం పాఠశాలలోని పిల్లలందరూ ఉపాధ్యాయులుగా మారి తరగతులను బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోఉపాధ్యాయులుగా డి. మమత, డీఈఓ గా బి .విక్రం, పీడీగా బి .అరవింద్, సిఆర్పి గా బి .సింధు, అటెండర్ గా యం.అరవింద్, డిఈఓ పి ఎ గా జి. శ్రీరామ్, ఉపాధ్యాయులుగా వినయ్, ఉమా, ఉష, వర్షిని ,భార్గవి, మేఘన ,అక్షిత ,రాజేశ్వరి, అజయ్, దీప్తిక ,వెన్నెల వెంకటేష్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, వజ్ర కుమారి , జయసుధ, నాగరాణి, జ్యోతి, అబ్దుల్ సత్తార్, ప్రదీప్ కుమార్, మాధవరావు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ చిల్డ్రన్ హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: పాల్వంచ పట్టణం లోని స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో శుక్రవారం నాడు బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ జి.భాస్కర్ రావు, ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్ రెడ్డి బాలల యడల నెహ్రూ కి ఉన్న అపారమైన ప్రేమను గూర్చి వివరించారు. బాలలే దేశానికి ఉజ్వల భవిష్యత్ అని,బాలల యొక్క సృజనాత్మకత, క్రమశిక్షణ,మరియు విద్య పట్ల ఆసక్తి సమాజ అభివృద్ధికి దారి తీస్తాయని అన్నారు.ఈ సందర్భంగా వివిధ క్రీడా సాంస్కృతిక పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.బాలలు ప్రదర్శించిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వేషధారణ ప్రతి ఒక్కరిని ఆకర్షించినది.అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బడి అభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి: అడిషనల్ కలెక్టర్ విద్యా చందన

**నివాస్ న్యూస్ టేకులపల్లి**



బాలల దినోత్సవాన్ని పురస్కరించు కొని విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పేరెంట్ టీచర్స్ మీటింగ్ ల సందర్భంగా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) విద్యా చందన గారు టేకులపల్లి మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముత్యాలపాడు (హెచ్ సి), బొమ్మనపల్లి పాఠశాలలను సందర్శించారు. జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం, తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ. .చైతన్యవంతులైన తల్లిదండ్రుల భాగస్వామ్యం బడి అభివృద్ధికి బలమైన ఆధారం. వారి సహకారమే పాఠశాల ఎదుగుదలకు మూలస్తంభమని పేర్కొన్నారు. పాఠశాల పురోగతిలో పాలుపంచుకున్న తల్లిదండ్రులను ఆమె అభినందించారు. ఉపాధ్యాయుల కృషిని ప్రశంసిస్తూ,ప్రణాళికాబద్ధ బోధన వల్ల విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి యస్.కె. సైదులు మాట్లాడుతూ.. పిటిఎం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య అనుసంధానాన్ని పెంచి విద్యార్థుల వికాసానికి దోహదం చేస్తాయని, ప్రతి నెలా జరిగే సమావేశాలకు తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్.సతీష్ కుమార్ మాట్లాడుతూ.. పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా బెంచీలు, ప్రహరీ గోడ, అదనపు గదులు వంటి అవసరాలకు సంబంధించిన ప్రతిపాదనలు పై అధికారులకు పంపించినట్టు తెలిపారు. తదుపరి బొమ్మనపల్లి పాఠశాలలో విద్యార్థులకు బెల్ట్, టైలను పంపిణీ చేశారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లీశ్వరి,కాంప్లెక్స్ హెచ్ ఎం మంగీలాల్, రామచందర్ సింగ్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, పద్మ, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గెలవకపోవడం ఓటమి కాదు.. మళ్లీ ప్రయత్నించకపోవడమే ఓటమి:డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్

**నివాస్ న్యూస్ పాల్వంచ**



ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అర్చరి జూనియర్స్, సీనియర్స్ సెలక్షన్స్ కిన్నెరసాని మోడల్ ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ నందు నిర్వహించడం జరిగిందని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ అన్నారు శుక్రవారం నాడు జిల్లాస్థాయి ఆర్చరీ జూనియర్ సీనియర్స్ సెలక్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు అర్చరి అసోసియేషన్ ఆఫ్ ఇండియా డెవలప్మెంట్ కమిటీ మెంబర్ పుట్ట శంకరయ్య, మరియు ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గిరిజన ఆర్చరీ సెలక్షన్స్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మన్యంలో మారుమూల ప్రాంతంలో ఉన్న గిరిజన విద్యార్థుల కోసం జిల్లాలోని కిన్నెరసాని లో బాలురకు, బాలికలకు కాచన పల్లి స్పోర్ట్స్ స్కూల్స్ నిర్వహించ బడుతున్నాయని, అందులో విలువిద్యలో రాణించుటకు మంచి శిక్షణ ఇస్తున్నారని అన్నారు. జిల్లాలోని గిరిజన విద్యార్థులకు విలువిద్యలో రాణించుటకు కృషి చేయాలని ఇండియా డెవలప్మెంట్ కమిటీ మెంబర్ పుట్ట శంకరయ్యను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో చంద్రమోహన్, ఏఎస్ఓ వెంకట్ నారాయణ,హెచ్ ఎం బి శంకర్, నాగేశ్వరరావు, రాంబాబు, పిడి బాలసుబ్రమణ్యం,అంజయ్య, వార్డెన్ పోలోబోయిన వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో అన్నంలో కాలు పెట్టి పడుకున్న వాచ్మెన్.



హైదరాబాద్, నివాస్ న్యూస్ నవంబర్ 14

సంగారెడ్డిజిల్లా ఇస్మాయిల్ ఖాన్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ హాస్టల్లో వాచ్ మెన్ నిర్వాకం. ఫుల్లుగా మద్యం తాగి విద్యార్థులకు వడ్డించే అన్నం గిన్నెలో కాలు పెట్టి పడుకున్న వాచ్ మెన్ నరేష్. వీడియో తీసి కాలేజీ అధికారులకు పంపిన విద్యార్థులు. ప్రభుత్వ కళాశాలలో మద్యం మత్తులో అన్నంలో కాలు వేసి పడుకున్న వాచ్మెన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అతన్ని విధులు నుండి తొలగించిన జిల్లా కలెక్టర్

## లక్ష్మీదేవిపల్లిలో నవీన్ యాదవ్ గెలుపు సంబరాలు

### జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి





నివాస్ న్యూస్ లక్ష్మీదేవిపల్లి (జిల్లా ప్రతినిధి హేమశ్రీ)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపుతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ఉన్న నమ్మకం స్పష్టంగా కనపడుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అఖండ మెజారిటీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తూము చౌదరి మాట్లాడుతూ...జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ గెలుపు ముఖ్యమన్న విషయాన్ని అర్థం చేసుకున్నారన్నారు.రౌండ్ రౌండ్కూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పెరిగిన ఆధిక్యమే ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి పాలనపై ఉన్న నమ్మకాన్ని చూపించిందన్నారు. జూబ్లీహిల్స్ గెలుపే నాందిగా రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని,అదేవిధంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, పిఏసిఎస్ అధ్యక్షులు మండే. హనుమంత రావు,పిఏసిఎస్ ఉపాధ్యక్షులు కూచిపూడి. జగన్, పూణె.శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.గౌస్ భాయ్, మాజీ సర్పంచ్ బండ. వెంకటేశ్వర్లు,లాలు, తాటి. తిరుమలేష్,రావు.మధు,కొంపెల్లి. వీరయ్య,ఉబ్బని.రాజు, వజ్జ. చందు,అంతడపుల.కృష్ణ, ఐకి.సత్యనారాయణ,కుంజ.సూరి బాబు,ఎండి.అయబ్ భాయ్, కాంపెల్లి.నరేష్,వంశీ, బ్యాండ్ రమణ,సుందర్ లాల్ కోరి, మాజీ.ఉపసర్పంచ్ మహేష్, శివ,మాతిన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అశ్రమ పాఠశాలలో అక్రమ డిప్యూటేషను రద్దు చేయాలి

### ఎల్ హెచ్ పి ఎస్ సంగారా భేరి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సునీల్ నాయక్





జనగాం జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 14

జనగాం జిల్లాలోని గిరిజన సంక్షేమ పాఠశాలలో ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్ రద్దుచేసి పాఠశాలలను రక్షించలని సునీల్ నాయక్ మాట్లాడుతూ. జనగం జిల్లాలో ప్రస్తుతం నాలుగు గిరిజన సంక్షేమ పాఠశాలలో నడుస్తున్నవి నర్మేటా జనగాం మరియు స్టేషన్ఘన్పూర్ లో బాలికలు మరియు బాలురు (02) ఈ పాఠశాలలో గిరిజన పేద కుటుంబాలకు చెందిన పిల్లలు చదువుకుంటున్నారు వీరి తల్లిదండ్రులు అత్యంత పేదవారు కావటం వల్ల హైదరాబాద్ కరీంనగర్ హనుమకొండ పట్టణాల్లో కూలినాలు చేసుకుంటూ జీవిస్తున్నారు ఉపాధ్యాయులపై నమ్మకంతో వారు ఎప్పుడో ఒకసారి పిల్లలను చూడడానికి వెళ్తారు కాగా ప్రస్తుత జనగాం డిటిడిఓ ఈ పాఠశాలల ఉపాధ్యాయులను పీజీహెచ్ఎంలను డిప్యూటేషన్ పేరుతో వారి సొంత ఇండ్ల దగ్గర ఉన్న పాఠశాలలకు పంపినారు ఇక్కడి విద్యార్థులకు సరైన బోధన లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారు నర్మేటా స్టేషన్ ఘన్పూర్ ల పీజీహెచ్ఎంలు ఇద్దరినీ హన్మకొండ డిప్యూటేషన్ పై పంపినారు ఈ రెండు పాఠశాలలకు చెందిన స్కూల్ అసిస్టెంట్లు ఐదుగురిని డిప్యూటేషన్ పై మ్యాస్ పి ఈ టి .తెలుగు. ఫిజిక్స్. బోధించే సి ఆర్ టి లను సైతం డిప్రెషన్ పేరుతో ములుగు మహబూబాద్ జిల్లాలకు పంపినారు ఈ విద్యార్థులకు ఆటలు కూడా చదువులో భాగం కానీ ఈ రెండు పాఠశాలల పిడి లు డిప్యూటేషన్ పై వెళ్ళినారు పిల్లలకు ఆటలు లేవు. ఒక్క టీచర్ కి ఒకే విద్యా సంవత్సరంలో రెండు కంటే ఎక్కువ డిప్యూటేషన్లు ఇస్తున్నారు పేద విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన కరువైంది వార్త పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ ఏమాత్రం చలనం లేదు కావున జనగం హనుమకొండ జిల్లాల డిటిడిఓ ఇచ్చిన అన్ని డిప్యూటేషన్లను రద్దు పరిచి విచారణ చేయించి జనగాం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు రక్షించగలరని విజ్ఞప్తి చేస్తున్నాం ఇట్లు భనోత్ సునీల్ నాయక్

## లక్ష కోట్ల మెజార్టీతో అఖండ విజయం దిశగా దూసుకుపోతున్న బిజెపి అభ్యర్థి



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 14

సగానికిపైగా ముస్లిం ఓటర్లున్న బీహార్లోని ఆలీనగర్ నియోజకవర్గంలో నామినేషన్ వెయ్యడానికి కూడా ఎవరూ ముందుకు రాకపోతే.. పాతికేళ్ల ఈ యువతి బీజేపీ నుంచి పోటీ చేసింది.. ప్రస్తుతం దాదాపు లక్ష ఓట్ల మెజారిటీతో అఖండ విజయం దిశగా దూసుకుపోతోంది..ఆమె పేరు మైథిలి ఠాకూర్.. ఆమె ఆమె సాధించనున్న విజయం కదా నిజమైన నారీశక్తికి అర్థం/ పరమార్థం.

## కల్వకుంట్ల కవిత సంచలన ట్వీట్



హైదరాబాద్ నివాసం నవంబర్ 14

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ ఓటమిపై సంచలన ట్వీట్ చేశారు. 'కర్మ ఈజ్ బ్యాక్' అంటూ బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమిని ఉద్దేశిస్తూ ఆమె వ్యాఖ్యానించారు. కవితను పార్టీ నుంచి బయటకు పంపిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికలో బీఆర్ఎస్ ఓడిపోవడంతో ఆమె ఈ విధంగా పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన జనం బాటలోనూ ఆమె బీఆర్ఎస్ను టార్గెట్ చేస్తూ మాట్లాడుతున్నారు. అయితే కారు పార్టీ ఓటమికి కవిత ఎపిసోడ్ కూడా ఒక కారణమే...

## మల్లంపల్లి మండలంలో పలువురి బాధిత కుటుంబాలకు కుంజా సూర్య పరామర్శ.





ములుగు నివాస్ న్యూస్ నవంబర్ 14

మల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వనమా శ్రీనివాస్ తల్లి ఇటీవలే అనారోగ్యంతో చనిపోగా ఈ రోజు వారి దశదిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క కుమారుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు లి అదే గ్రామానికి చెందిన అంకం సతీష్ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటుకల కరుణాకర్ తల్లి సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ములుగు పట్టణ కేంద్రానికి చెందిన కొత్త సరిత ఇటీవలే చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం సాయం చేసి,5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి , బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్ గారు,ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా గారు,యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి గారు, ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్ గారు,చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి ,మూల గణేష్ రెడ్డి గోల్కొండ రాజు ,గొర్రె కుమార్ ,తాళ్ళపల్లి సాంబయ్యా తదితరులు పాల్గొన్నారు


## జూబ్లీహిల్స్ కాంగ్రెస్కు కలిసొచ్చిన ఎంఐఎంమద్దతు




హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 14

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 16 ఏళ్లుగా గెలుపు కోసం ఎదురుచూస్తున్న కాంగ్రెస్కు ఈ ఉపఎన్నిక కలిసి వచ్చింది. కాగా ఈసారి కాంగ్రెస్కు అటు MIMతో పాటు TJS, CPI, CPM సహా పలు పార్టీల నేతలు మద్దతు తెలిపారు. మద్దతు కూడగట్టడంలో CM రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించడంతో ఆ పార్టీలు ఉపఎన్నికలో పోటీ చేయకుండా కాంగ్రెస్కు సపోర్ట్ చేశాయి. దీంతో అత్యధిక మెజార్టీతో హస్తం పార్టీ విజయం సాధించింది.

## బ్యాంక్ సేవల్లో లంచ్ బ్రేక్ పేరుతో కౌంటర్లను మూసివేయడానికి వీలులేదు.




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 14

భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) నిబంధనల ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ లేదా సహకార బ్యాంకుల్లో భోజనం కోసం ఎలాంటి నిర్ణీత సమయం లేదు. భోజన సమయంలో కౌంటర్లన్నీ ఒకేసారి మూసివేయకూడదు. విధుల్లో ఉన్న సిబ్బందిలో ఎవరో ఒకరు రొటేషన్ పద్ధతిలో కస్టమర్లకు తప్పనిసరిగా సేవలు అందించాల్సి ఉంటుంది. ఒకప్పుడు బ్యాంకుల్లో ఈ లంచ్ బ్రేక్ ఉండేది... కానీ ప్రస్తుతం ఇది చెల్లదు. ఒకవేళ ఏ బ్యాంకులోనైనా లంచ్ బ్రేక్ పేరు చెప్పి ఇబ్బంది పెడితే వినియోగదారులు ఆర్బీఐ కస్టమర్ కేర్కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు

## డిపాజిట్ పోలేదనే కేటీఆర్ ఆనందం !



హైదరాబాద్ నివాస్ న్యూస్

నవంబర్ 14 ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిచినా సరే కేటీఆర్ ఉత్సాహంగా ఉన్నారు. ఫలితం అధికారికంగా ప్రకటించకముందే తెలంగాణ భవన్ లో ప్రెస్మీట్ పెట్టారు. తనలో నిరాశ ఎక్కడా కనిపించలేదు. అలా కనిపించకుండా ఆయన చూసుకున్నారని కూడా అనుకోలేరు. ఎందుకంటే ఆయన నిజంగానే సంతోషంగా ఉన్నారు. అందరికీ థ్యాంక్స్ చెప్పారు. కేటీఆర్ ఆనందం ఎందుకో ఆయన మాటల్లోనే స్పష్టం అయింది.

కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం తామేనని నిరూపించుకున్నామని.. ఓడిపోయినా 38 శాతం ఓట్లు వచ్చాయన్నారు. బీజేపీ డిపాజిట్ కోల్పోయిందని గుర్తు చేశారు. అంటే తమ పార్టీ కరిగిపోతుందని.. కనుమరుగు అయిపోతుందని ఇక ప్రచారం జరగదని.. తామే ప్రత్యామ్నాయంగా ఉంటాయమన్న భరోసాకి ఆయన వచ్చారు. బీజేపీ ఎదగదనితమ స్థానాన్ని ఆక్రమించదని ఆయనకు ధైర్యం వచ్చింది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇతర చోట్లా ఉనికి కోల్పోతుంది కాబట్టి వచ్చే ఎన్నికల నాటికి తామే గెలుస్తామన్న నమ్మకాన్ని పెంచుకున్నారు.

గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉపఎన్నికలు జరిగితే ఒక్క చోట కూడా కాంగ్రెస్ గెలవలేదు సరి కదా.. డిపాజిట్లు కూడా తెచ్చుకోలేదు. కేటీఆర్ ఇదే గుర్తు చేసి ..తమలో కూడా ఆ ధైర్యం ఉందని చెప్పుకున్నారు. ప్రధానప్రతిపక్షంగా తమ బాధ్యత ఇక ముందు కూడా నిర్వర్తిస్తామని ఆయన చెప్పారు. మాగంటి సునీత ఈ ఫలితంపై తీవ్రంగా స్పందించారు. ఇది అసలు గెలుపు కాదన్నారు. కానీ కేటీఆర్ మాత్రం ఓడిపోయినా పర్వాలేదు.. ప్రత్యామ్నాయంగా ఉన్నామని సంతోషపడుతున్నారు.

## మూడు నియోజకవర్గాల్లో లెఫ్ట్ గెలుపు..

పాట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 3 నియోజకవార్గాల్లో లెఫ్ట్ అభ్యర్థులు గెలిచారు. సిపిఎం బిభూదిపూర్ నియోజకవర్గంలో 10,281 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఉజియార్పూర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని బిభూదిపూర్ అసెంబ్లీ స్థానంలో సిపిఎం అభ్యర్థి 55 ఏళ్ల అజయ్ కుమార్ 10,281 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. జెడియూ పార్టీ అభ్యర్థి రవీనా కుష్వాహాకి 68,965 ఓట్లు రాగా, అజరుకుమార్కు 79,246 ఓట్లు వచ్చాయి. మరో స్వతంత్ర అభ్యర్థి రూపాంజలీ కుమారి 14,456 ఓట్లు సాధించారు. కుష్వాహా కమ్యూనిటి ఆధిపత్యం ఉన్న ఈ స్థానంలో సిపిఎం రెండోవసారి గెలిచింది. 2020 ఎన్నికల్లో అజయ్ కుమార్ 40,496 వేల మెజార్టీతో గెలుపొందారు. ఈ సెగ్మెంట్లో సిపిఎం 4సార్లు గెలిచింది.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బోరబండ డివిజన్ ఇన్చార్జిగా వ్యవహరించిన మంత్రి సీతక్క..



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 14**

కాంగ్రెస్ విజయం తర్వాత విమెన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, బోరబండ కార్పొ రేటర్ బాబా ఫసియుద్దీన్ తో పాటు స్థానిక నేతలతో సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. cm కి పుష్ప గుచ్చ0 అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

## బాలల దినోత్సవ శుభాకాంక్షలు భారతదేశానికి జె వెంకటపతి రాజు పుడమి ఫౌండేషన్. చైర్మన్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న కూడా మన దేశ పరిస్థితి మారలేదు. నవంబర్ 14వ రోజున మన దేశంలో బాలల దినోత్సవం జరుపుకుంటున్నాము. అయినప్పటికీ దేశంలో అక్షరాస్యత,బాల కార్మికుల వ్యవస్థ, బాల్య వివాహాలు, మైనర్లపై లైంగిక వేధింపులు ఇంకా అలాగే కొనసాగుతున్నాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నామ మాత్రమే బాలల దినోత్సవం రోజు హామీల మీద హామీలు ఇస్తూ ప్రభుత్వాలు పబ్బం గడిపేస్తున్నాయి. ఒకవేళ నిజానికి ప్రభుత్వాలు బాలల దినోత్సవం రోజున హామీలు ఒకటే ఇవ్వడం కాకుండా విద్య,వైద్యం,బాల కార్మికుల వ్యవస్థ, బాల్యవివాహాలు, మైనర్లపై జరుగుతున్న అరాచకాల మీద దృష్టి పెట్టి వచ్చే జనరేషన్ కి ప్రభుత్వాలు వీటన్నింటినీ నిర్మూలించాలని కోరుచున్నాము. జె వెంకటపతి రాజు పుడమి ఫౌండేషన్ చైర్మన్

## బాలల నేస్తం.చాచా నెహ్రూ.

**తెలుగు ఉపన్యాసకులు,సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్..**



**నివాస్ న్యూస్ ప్రతినిధి.**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.నేటి బాలలే రేపటి పౌరులు, రేపటి జాతి సంపదలు,బాలల నేస్తం చాచా నెహ్రూ అని తెలుగు ఉపన్యాసకులు బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలుగు ఉపన్యాసకులు,సామాజికవేత్త మహేష్ గౌడ్ మాట్లాడుతూ విరిసి విరియని కుసుమాలతోనే సరైన విద్యతో పాటు మెరుగైన సమాజాన్ని నిర్వహించవచ్చుని, సుసంపన్నమైన దేశం కోసం సిద్ధమవుతున్న నేటి ఆణిముత్యాలు రేపటి మన జాతి రత్నాలు అని,తల్లిదండ్రుల కలల ప్రతిరూపాలు భావి భారత పౌరులని వారికి విద్యతో పాటు మంచి విలువలను నేర్పుదామని,పాలబుగ్గల నవ్వులు అపురూపమైన క్షణాలు..మరుపురాని జ్ఞాపకాలు బాల్యం ఒక వరమని,పిల్లలు భగవంతుని స్వరూపులని కళ్ళకపట0 ఎరుగని కరుణామయులని,రివ్వున ఎగిరే గువ్వలని బాలల దినోత్సవ సందర్భంగా ఆయన అన్నారు.నవంబర్ 14 వచ్చింద0టే బాలలకు బోలెడంత సందడి తెస్తుందని ఈరోజు అంటే పిల్లలకు పండగ లాంటిదని,బాలల దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా వేడుకలాగా జరుపుకుంటారని పేర్కొన్నారు.నెహ్రూకు పిల్లలన్నా,గులాబీలన్న అమితమైన ప్రేమని,పిల్లలకు కూడా నెహ్రు అంటే వల్లమాలిన ప్రేమని ఆయన్ని ముద్దుగా చాచా నెహ్రూ,'చాచాజీ' అని పిలుస్తారని అందుకే నవంబర్ 14 న నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటామని ఆయన బర్త్ డేను చిల్డ్రన్స్ డే గా నిర్వహించడం ఆనవాయితీగా జరుపుకుంటున్నామన్నారు.ఈరోజున ప్రతి పాఠశాలలో పండుగ వాతావరణం ఉంటుందని పిల్లలకు ఇష్టమైన చాక్లెట్లు, ఇతర కానుకలు పంచి పెడతారని,సాంస్కృతిక కార్యక్రమాలతో పిల్లల్లో ఉత్సాహం నింపుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భీ0రెడ్డి, సిద్రా0,రాధిక,ప్రభావతి,అరుణ, లక్ష్మి,నర్మద తదితరులు పాల్గొన్నారు.

## ఎపిలో సెకండరీ/శాటిలైట్ ఎండిఎఫ్ యూనిట్ ఏర్పాటు చేయండి

**యాక్షన్ టెసా సిఇఓ వివేక్ జైన్ తో మంత్రి నారా లోకేష్ భేటీ**




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 14**

విశాఖపట్నం: యాక్షన్ టెసా ఎండి / సిఇఓ వివేక్ జైన్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ లో భేటీ అయ్యారు. యాక్షన్ టెసా భారతదేశంలోని ప్రముఖ ఇంజనీర్డ్ కలప ప్యానెల్ తయారీదారు. 1970లలో స్థాపితమైన ఈ సంస్థ పాదరక్షలు, ఎలక్ట్రానిక్స్, రియల్ ఎస్టేట్, రసాయనాలు, ఫ్లెక్స్ తయారీ, బొగ్గు మైనింగ్, ఇంజనీర్డ్ కలప ఉత్పత్తులలో విభిన్న కార్యకలాపాలను నిర్వహిస్తోంది. 2025లో రూ.4,865కోట్ల వార్షిక రెవిన్యూ సాధించిన యాక్షన్ టెసా దేశంలో ఎ క్లాస్ నగరాలు, 70శాతం బి క్లాస్ నగరాల్లో పాన్ ఇండియా ఉనికి కలిగి ఉంది.

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... సెకండరీ/శాటిలైట్ ఎండిఎఫ్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుచేయండి. ప్రస్తుతం సితార్ గంజ్ తయారీ కేంద్రం 7.5లక్షల సిబిఎం సామర్థ్యంతో పనిచేస్తున్నందున, ఎపిలో సెకండరీ యూనిట్ ఏర్పాటుచేస్తే అదనపు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లకు డిమాండ్ మద్దతునిస్తుందని చెప్పారు. సిఇఓ వివేక్ జైన్ మాట్లాడుతూ డిల్లీ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థలో ప్రస్తుతం 2,846మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. 2018లో మేం ఏడోతరం కాంటిరోల్ టెక్నాలజీని విజయవంతంగా ప్రారంభించాం. ఉత్పత్తి వైవిధ్యం కోసం డోమ్ టెక్నాలజీని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని వివేక్ జైన్ తెలిపారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు, సింగపూర్ హెూం శాఖామంత్రి షణ్ముగం సమక్షంలో



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 14**

సింగపూర్ ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు మంత్రి నారా లోకేష్-సింగపూర్ విదేశీ వ్యవహారాలు, ట్రేడ్ ఇండస్ట్రీ మంత్రి గాన్ సో హాంగ్ ఒప్పంద పత్రాలను ఇచ్చి పుచ్చుకున్నారు. అర్బన్ గవర్నెన్స్, రియల్ టైమ్, డిజిటల్ గవర్నెన్స్ ట్రాన్సఫర్మేషన్, సుస్థిరాభివృద్ధి అంశాలపై అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ఇన్నోవేటివ్ ప్రాజెక్టుల్లో సింగపూర్ కంపెనీలతో కలిసి పనిచేసేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...'ఏపీ – సింగపూర్ మధ్య కుదిరిన ఎంఓయూ ఓ అద్భుతమైన ప్రయాణానికి నాంది అని ప్రకటించారు.

## సిఐఐ పట్నర్షిప్ సమ్మెలో పాల్గొనే ందుకు వచ్చిన ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికిన చంద్రబాబు



**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 14**

విశాఖపట్నంలో జరుగుతోన్న సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు వచ్చిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్వాగతం పలికారు. అనంతరం ఉపరాష్ట్రపతికి ఇచ్చిన అల్పాహార విందులో గవర్నర్ అబ్దుల్ నజీర్ , సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ , రామ్మోహన్ నాయుడు మంత్రి నారా లోకేష్, ఇతర మంత్రులు పాల్గొన్నారు.

## బీహార్ బిజెపి మ్యాజిక్ ఫిగర్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 14**

బీహార్‌లో మ్యాజిక్ ఫిగర్ 122 దాటిన ఎన్డీఏ.. ఎన్డీఏ కూటమి 138, ఎంజీబీ 76, జేఎస్పీ 3 సీట్లలో ఆధిక్యం

## క్రీడాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం. చేసిన. పి ఈ టి బి. గోపాలం



నివాస్.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పట్టణం ఆనంపల్లి గేరి కిచెందిన భార్య భర్తలు నీలిగిరి నీలి అంజమ్మ కూతురు నీలి నందిని, 2017 సంవత్సరంలో విశ్రాంత పీఈటి బి.గోపాలం దగ్గర 9 క్రీడాంశాలలో మెరుగైన శిక్షణ పొంది, హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో 2017లో నాలుగో తరగతిలో ప్రవేశం పొంది, అక్కడ కోచ్ ల ద్వారా ఫుట్బాల్ క్రీడల యందు శిక్షణ పొంది రాష్ట్రస్థాయి ఫుట్బాల్ క్రీడలలో అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి, 2021లో బీహార్ పాట్నాల్లో సబ్ జూనియర్స్ ఫుట్బాల్ క్రీడల్లో పాల్గొని ప్రశంసా పత్రం పొందినది. 2022 లో రాజస్థాన్ జైపూర్ లో జరిగిన జూనియర్స్ బాలికల ఫుట్బాల్ క్రీడలలో పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించినది. 2023లో కర్ణాటక బెంగుళూరులో జరిగిన జాతీయస్థాయి ఫుట్బాల్ క్రీడలలో పాల్గొని ప్రశంసా పత్రం పొందినది. 2024 ఢిల్లీలో జరిగిన స్కూల్ గేమ్స్ 17 సంవత్సరాల లోపు ఇంటర్నేషనల్ ఫుట్బాల్ క్రీడలలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించినది. ప్రస్తుతము అకింపేట క్రీడా పాఠశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతూ, అక్టోబర్ 22 నుండి 24 వరకు సంగారెడ్డి లో జరిగిన 19 సంవత్సరాల లోపు స్కూల్ గేమ్స్ ఫుట్బాల్ క్రీడలలో పాల్గొని ప్రతిభ చాటి,5వ సారి జాతీయస్థాయి ఫుట్బాల్ క్రీడలకు ఎంపికై, ఈ నెల చివర్లో మణిపూర్ లో జరుగు జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొంటుంది. ఈ నెల 14న క్రీడా పాఠశాలకు పంపుటకు కృషిచేసిన విశ్రాంత పీఈటి బి.గోపాలం ఆశీర్వాదం పొందుటకు వచ్చిన సందర్భముగా ఆయన చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని, నీలి నందినిని ఘనంగా సన్మానించి, అభినందించి, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు.

అలాగే నీలిగిరి నీలి అంజమ్మ కుమారుడు బి.గోపాలం దగ్గర 2019లో క్రీడా పాఠశాలకు సంబంధించిన క్రీడ అంశాలలో శిక్షణ పొంది, 2019లో కరీంనగర్ క్రీడా పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశం పొందినాడు. అక్కడ జిమ్నాస్టిక్స్ క్రీడలలో మెరుగైన శిక్షణ పొంది, 2021 నుండి రాష్ట్రస్థాయి జమున స్టిక్స్ క్రీడలలో పాల్గొంటూ, 2024లో జాతీయస్థాయి జిమ్నాస్టిక్స్ క్రీడలకు ఎంపికై చెన్నైలో జరిగిన క్రీడలలో పాల్గొన్నారు. ఈ నెల 1 నుండి 2 వరకు వరంగల్లో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్ 19 ఇయర్స్ విభాగంలో జిమ్ నా స్టిక్స్ ఆక్రో బాటిక్స్.క్రీడలలో క్రీడా పుణ్యతను ప్రదర్శించి ప్రథమ స్థానం పొంది, జాతీయస్థాయి జమున స్టిక్స్ క్రీడలకు ఎంపికై ఈ నెల చివర్లో ఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొంటాడు. ఈనెల 14న చిల్డ్రన్స్ డే సందర్భంగా విశ్రాంత పీఈటి బి.గోపాలం అక్క తమ్ముడు అయినా నీలి నందిని, నీలి శివ ను ఘనంగా సన్మానించి అభినందించి, అంతర్జాతీయ స్థాయి క్రీడలకు ఎదగాలని ఆశీర్వదించి, క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని బి.గోపాలం తెలిపారు. నీలిగిరి మాట్లాడుతూ విశ్రాంత పిఈటి బి. గోపాలం కృషి ఫలితంగా నా కూతురు నందిని, నా కొడుకు శివ క్రీడా పాఠశాలలో ప్రవేశం పొంది, జాతీయ స్థాయి క్రీడలలో అక్క తమ్ముడు రాణిస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, బి.గోపాలం కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విశాఖ చేరుకున్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

**విశాఖ జిల్లా నివాస్ న్యూస్**

నవంబర్ 14 విశాఖ ఐఎన్ఎస్ డేగాలో ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ కు ఘనస్వాగతం పలికిన గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి నారా లోకేష్ ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ కు ఘనస్వాగతం కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు కాసేపట్లో సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ జరిగే ఏయూ ప్రాంగణానికి చేరుకోనున్న ఉప రాష్ట్రపతి రెండు రోజుల పాటు జరిగే భాగస్వామ్య సదస్సును ప్రారంభించనున్న ఉప రాష్ట్రపతి



## విశాఖ భాగస్వామ్య సదస్సుకు 72 దేశాల ప్రతినిధులు వచ్చారు.



**విశాఖ జిల్లా నివాస్ న్యూస్**

నవంబర్ 14సీఐఐ భాగస్వామ్య సదస్సుకు మొత్తం 2,500 మంది వచ్చారు. దేశంలోనే అందమైన నగరం విశాఖ.. విశాఖను సురక్షితమైన నగరంగా కేంద్రం ఇటీవల ప్రకటించింది. దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్.. పెట్టుబడిదారుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ మారుతోంది. పీయూష్ గోయల్ డైనమిక్, సృజనాత్మకత కలిగిన నాయకుడు. మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది.. మోదీ పాలనా సంస్కరణలను దేశ ప్రజలు విశ్వసించారు. వచ్చే ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వం గెలుస్తుంది..

దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారు. 2047లోగా మన దేశం నంబర్‌వన్ ఎకానమీ అవుతుంది. ప్రజలను, వనరులను, సాంకేతికతను సమర్థంగా వాడుకుంటే తిరుగులేదు : సీఎం చంద్రబాబు

## అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కుమార్తె వివాహ వేడుకకు హాజరైన మంత్రి లోకేష్

అనకాపల్లి నివాసం నవంబర్ 14 భోగాపురం: సీనియర్ నాయకులు, అనకాపల్లి జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కుమార్తె వివాహ వేడుకకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. విజయనగరం జిల్లా భోగాపురంలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు లక్ష్మీ రమ్య, అనంత్ బాబులను ఆశ్వీరించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు పుష్పగుచ్ఛం అంచింది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.



# మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని లో ఘనంగా బాలల దినోత్సవం

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ..



నివాస్ న్యూస్ పాల్వంచ

మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జీ హెచ్ ఎం బి.శంకర్ మాట్లాడుతూ.. బాల్యం భగవంతుడు ఇచ్చిన వరం.. బాల్యంలో సరైన మార్గంలో పయనిస్తే మన దేశ కీర్తి పతాకపు రెపరెపలు ప్రపంచానికి కనిపిస్తాయి అన్నారు.అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం నవంబర్ 14 న భారతదేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజున జరుపుకుంటారు, అతను పిల్లలను ఇష్టపడేవాడని అన్నారు.ఐటిడిఎ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఐఎఎస్ గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం చేస్తున్న కృషి అమోఘమని కొనియాడారు.ప్రాంగణంలో ఉన్న సరస్వతి విగ్రహానికి సుందరంగా అలకరించిన మహిళ ఉపాధ్యాయనీలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ఉపాధ్యాయ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రెటరీ ఎస్.బాలు,వార్డెన్ పోలేబోయిన వెంకటేశ్వర్లు,బాల సుబ్రమణ్యం, స్వరూప రాణి,పద్మావతమ్మ, ఇంగ్లీష్ బాలు,కోటేశ్వర రావు, విజయమ్మ రాంధాన్,క్రిష్ణ,సుక్య, రవి,శశ్షిత,వెంకన్న,భాస్కర్ శ్రీవిద్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# గర్భిణీ స్త్రీలకు భరోసా 102 అమ్మ ఒడి వాహనాలు

## 102 -అమ్మ ఒడి వాహనాలు జిల్లా ప్రజలు వినియోగించుకోవాలి- సూపర్వైజర్ రాఘవేంద్ర



నివాస్. న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా.102 అమ్మ వడి సిబ్బంది సేవలు బాగున్నాయి- డిఎం అండ్ హెచ్ ఓ జయ చంద్రమోహన్ నారాయణపేట జిల్లా: నారాయణపేట జిల్లాలోని వివిధ మండలాలలో 102 అమ్మఒడి, 8 మక్తల్-2, మద్దూర్-1, నారాయణపేట -2,మరికల్-1, ధన్వాడ -1, కోస్గి -1వాహనాలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి గర్భిణీ గర్భం దాల్చిన అప్పటి నుంచి డెలివరీ అయ్యేంతవరకు, వారిని దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి రక్త పరీక్షల కోసం లేదా స్కానింగ్ ల కోసం, మరియు చిన్న పిల్లలకు వ్యాక్సిన్ కోసం, ప్రభుత్వ హాస్పిటల్ లో సిజరిన్లు అయిన తర్వాత వారి యొక్క కుట్లు కూడా 102 నెంబర్ కి కాల్ చేస్తే వారే వచ్చి మీ ఇంటి దగ్గర నుంచి మిమ్మల్ని ఆ వాహనంలో జాగ్రత్త దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తారు అక్కడ అక్కడ డాక్టర్లు పరీక్షించిన తర్వాత,పరీక్షల నిమిత్తం మళ్లీ వారినే ఉచితంగా హాస్పిటల్ నుంచి వారి స్వగ్రామానికి ఉచితంగా తరలిస్తున్నారు, గర్భిణీ స్త్రీలకు 102 అమ్మఒడి వాహనాలు వారికి ఎంతగానోఉ పయోగపడుతున్నాయి ప్రజలు ప్రభుత్వానికి మరియు జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు,

# ఘోర రోడ్డు ప్రమాదం.. 8 మంది మృతి




హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 14

మహారాష్ట్రలోని పుణేకు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైవేపై ఆరు వాహనాలను ట్రక్కు ఢీకొట్టింది. ఆరు వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది స్పాట్లోనే మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను రెస్క్యూ బృందాలు ఆస్పత్రులకు తరలించాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# బీహార్ ఎన్నికల విజయంపై నాగారంలో బీజేపీ శ్రేణుల సంబరాలు





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం నవంబర్ 14 బీహార్ రాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ కూటమి విజయం సాధించడంతో, మేడ్చల్ జిల్లాలోని నాగారం పట్టణంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా విజయోత్సవాలు నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజయోత్సవాల్లో బాణాసంచా పేల్చి, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ప్రాంతం సందడి వాతావరణంతో మార్మోగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ చంద్ర రెడ్డి, బీహార్ ఎన్నికల ఫలితాలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంపై దేశ ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలపరిచాయని పేర్కొన్నారు. మోడీ దేశాన్ని ఏకతాటిపైకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ తన శక్తిని చాటుతూ అధికారాన్ని అలంకరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు నాగరాజు యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు, మున్సిపల్ కార్యకర్తలు మరియు బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.

# గుండెపోటుతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి మృతి






హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 14

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థి ఒకరు గుండెపోటుతో మృతి చెందారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ అన్వర్ గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు.కాగా మరి కాసేపట్లో ఫలితాలు వెలువడనున్న క్రమంలో అన్వర్ మృతి చెందడం కలకలం రేపింది. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతోంది.

కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియంలో

ఎన్నికల ఫలితాల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుతంగా జరిగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను హైదరాబాద్లోని కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియంలో నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు కోసం ఒక వరుసకు 21 టేబుళ్ల చొప్పున మొత్తం 42 టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఈ నియోజకవర్గంలో మొత్తం 407 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఫలితాలను 10 రౌండ్లలో లెక్కించనున్నారు. ఒక్కో రౌండ్కు సుమారు 40 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉందని, ఈ లెక్కన మధ్యాహ్నం 2 గంటలకల్లా తుది ఫలితం వెలువడే అవకాశం ఉందని జిల్లా ఎన్నికల అధికారి వెల్లడించారు. కౌంటింగ్ ప్రక్రియ కోసం 186 మంది సిబ్బందిని నియమించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రతి టేబుల్కు సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుంది. అప్డేట్స్ను ఎల్ఈడీ స్క్రీన్లు, ఈసీ యాప్ ద్వారా అందుబాటులో ఉంచుతామన్నారు. కౌంటింగ్ సెంటర్లోకి అభ్యర్థులు, వారి ఎన్నికల ప్రతినిధులు, అనుమతిచ్చిన కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే ప్రవేశం ఉంటుందని స్పష్టం చేశారు. ఇతరులెవరికీ అనుమతి ఉండదని చెప్పారు. కౌంటింగ్ సెంటర్ పరిసరాల్లో సెక్షన్ 144 అమలులో ఉంటుందని, ఉల్లంఘనలపై చర్యలు తప్పవని సీఈవో హెచ్చరించారు.

# శంషాబాద్లో ల్యాండ్ అయిన బాహుబలి ఫ్లైట్



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 14

ప్రపంచంలోని అతిపెద్ద కార్గో విమానాల్లో ఒకటైన ఆంటోనోవ్ 124 "రుస్లాన్" ఈరోజు హైదరాబాద్లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. ఉక్రెయిన్లో నిర్మించిన ఈ భారీ విమానం చూపరుల దృష్టిని ఆకర్షించింది. 150 టన్నుల వరకు సరుకును మోసుకెళ్లగలదు. 36 మీటర్ల పొడవైన కార్గో బే ఉ ంటుంది. దీని ద్వారా భారీ యంత్రాలు, వాహనాలు, విమాన భాగాలను కూడా రవాణా చేయడానికి వీలవుతుంది.

# హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ ఘనవిజయం.




హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 14

25 వేలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందిన నవీన్‌యాదవ్. కాసేపట్లో అధికారికంగా ప్రకటించనున్న ఎన్నికల సంఘం. సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశం. గాంధీభవన్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు. బాణసంచా కాల్చి సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు. మిఠాయిలు తినిపించుకుని మంత్రులు, ముఖ్య నేతల శుభాకాంక్షలు.

# మక్తల్ లో ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు భారతదేశ మొదటి ప్రధానమంత్రి స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జయంతి కార్యక్రమాన్ని మక్తల్ నెహ్రూ గంజ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మక్తల్ టౌన్ అధ్యక్షులు బి.రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి టౌన్ అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ నెహ్రూ 1889 నవంబర్ 14వ తేదీన అలహాబాద్ లోని నేటి (ప్రయాగ్రాజ్ ఉత్తరప్రదేశ్ )లో మోతిలాల్ నెహ్రూ, స్వరూపా రాణి దంపతులకు జన్మించడం జరిగింది.. నెహ్రు తన విద్యభ్యాస సమయంలో బ్రిటిష్ ఇండియా కాలంలో నాటి రాజకీయ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలిస్తుండే వాడు.. .జవహర్ లాల్ నెహ్రు కాంగ్రెస్‌కు విధేయుడిగా ఉంటూ గాంధీజీతో కలిసి ఉండాలని నిర్ణయించుకుని 1912 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. నెహ్రు గారు స్వాతంత్ర్య ఉద్యమంలో అనేక పోరాటాలు చేసి ఎన్నో జైలు జీవితాలను అనుభవించడం జరిగింది.1942 నుండి 1946 వరకు అహ్మద్‌నగర్‌లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న సమయంలో డిస్కవరీ ఆఫ్ ఇండియా, టూవార్డ్ ఫ్రీడమ్ అనే పుస్తకాన్ని ఆయన రచించారు. జవహర్‌లాల్ నెహ్రూ 1927లో సంపూర్ణ జాతీయ స్వాతంత్ర్యం గురించి ఆలోచనను అందించారు. అతను 15 ఆగస్టు 1947న ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు. "ట్రస్ట్ విత్ డెస్టినీ" అనే తన ప్రసిద్ధ ప్రసంగాన్ని అందించాడు.

నెహ్రూ ఆధునిక భారతదేశ రూపశిల్పిగా ప్రసిద్ధి చెందారు.

నెహ్రు దేశ పరిస్థితులను చూసి అనేక రకాలైనటువంటి ఆర్థిక సంస్కరణలు తీసుకురావడంతో పాటు, ఆనకట్టలే ఆధునిక దేవాలయాలు అని భావించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు, బాక్రానంగల్,ప్రాజెక్ట్ సర్దార్ సరోవర్ ప్రాజెక్టు,హిరాకుడ్ ప్రాజెక్ట్ ఇలా అనేక రకాలైనటువంటి ప్రాజెక్టులను నిర్మాణం చేయడం జరిగింది. ఆయన భారతదేశానికి సుదీర్ఘంగా 17 సంవత్సరాల పాటు ప్రధాన మంత్రిగా సేవలందించారు.ఆయనకు పిల్లలంటే ఎంతో ఇష్టం తాను పిల్లలను కలిసినప్పుడు ఆ పిల్లలతో తాను ఒక పిల్లవాడై వారితో కలిసి పోయేవాడు. పిల్లలు వారిని ముద్దుగా చాచా అని పిలుచుకునేవారు. నెహ్రూ జన్మదినం సందర్భంగా నవంబర్ 14వ తేదీని బాలల దినోత్సవం గా జరుపుకుంటారని మాట్లాడడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కట్ట సురేష్ కుమార్ గుప్తా, సాయి ఫైనాన్స్ శీను, గొల్లపల్లి నారాయణ, ఏ. రవికుమార్, జి.రవికుమార్, మందుల నరేందర్, బోయ వెంకటేష్, కట్ట వెంకటేష్ వాకిటి శ్యామ్, శాలం, ఫయాజ్, రంజిత్ రెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి, అసముద్దీన్, శంషాద్దీన్ , ఓబులేష్,బ్యాగరి సురేష్, అఫ్రోజ్,వెంకటేష్,రావుఫ్, బోయ నరసింహ ,బాల్ రాజ్ , నర్సింలు, కృష్ణ , మొగులప్ప నాదేర్ తదితరులు పాల్గొన్నారు..

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయం వేడుకలు నాగారంలో సందడి





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం నవంబర్ 14 జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో ఘన విజయం సాధించడంతో, మేడ్చల్ జిల్లాలోని నాగారం మున్సిపాలిటీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద సాయంత్రం నిర్వహించిన విజయోత్సవంలో పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నాయి. పార్టీ అభ్యర్థి జూబ్లీహిల్స్‌లో సాధించిన విజయాన్ని గుర్తిస్తూ నాయకులు, కార్యకర్తలు భారీగా బాణాసంచా పేల్చి వాతావరణాన్ని సందడి చేశారు. అనంతరం పరస్పరం స్వీట్లు పంచుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ విజయం రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీపై పెరుగుతున్న ప్రజాభిమానానికి నిదర్శనమన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ విజయానికి కష్టపడిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. విజయోత్సవాల్లో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కౌన్సిలర్లు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రూ.2500 కోట్లతో ప్రాజెక్టు

గ్రేటర్ విశాఖ బ్యూరో : డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ త్వరలో ఎపిలో రూ.2500 కోట్లతో మరో మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నెలకొల్పనుందని ఆ సంస్థ సిఇఒ నిమ్మగడ్డ కుటుంబరావు వెల్లడించారు. సిఐఐ సదస్సులో ఎంఒయు చేసుకోవడానికి శుక్రవారం విచ్చేసిన ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. శ్రీ సిటీలో ఇప్పటికే ప్రాజెక్టు నడుస్తోందని, రెండువేల మంది ఉపాధి పొందుతున్నారని, త్వరలో ఎపిలో మరోచోట యూనిట్ స్థాపించి సుమారు ఐదువేల మందికి ఉపాధి కల్పించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో రెండు ప్లాంట్లు డైకిన్‌కు ఉన్నాయని, మూడో ప్లాంట్‌ను 125 ఎకరాల్లో ఏర్పాటు చేసేందుకు పరిశీలన చేస్తున్నామని తెలిపారు.

విజయనగరం జిల్లాలో రూ.300 కోట్లతో రెన్యు సోలార్ ప్రాజెక్టు

విన్‌సోల్ గ్రీన్ సొల్యూషన్స్ సిఇఒ మేకా శేషగిరి

రెన్యు సోలార్ ప్రాజెక్టు యూనిట్‌ను రాష్ట్రంలో రూ.300 కోట్లతో 70 మెగావాట్ల సామర్థ్యంతో త్వరలో ఏర్పాటు చేయబోతున్నామని విన్‌సోల్ గ్రీన్ సొల్యూషన్స్ సిఇఒ మేకా శేషగిరి వెల్లడించారు. సిఐఐ సదస్సుల్లో పాల్గొనేందుకు విచ్చేసిన ఆయన శుక్రవారం 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో తాము ఇదివరకే కొనుగోలు చేసిన భూమి ఉందని, ఆ యూనిట్‌ను అక్కడ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. 2026 డిసెంబరు నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని, సుమారు 200 మందికి ఉపాధి కల్పించబోతున్నామని తెలిపారు